జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 14-1-2025 శ్రీకాకుళం సంపుటి: 2 సంచిక: 219 పేజీలు: 4 వెల : రూ.7

# పల్లెకు.. సంక్రాంతి శోభ





* సంప్రదాయంగా భోగి * కళకళలాడుతున్న గ్రామాలు * కిటకిటలాడుతున్న షాపింగ్‌మాల్స్, మార్కెట్లు * రద్దీగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు * ఆలయాల్లో గోదాదేవి కళ్యాణాలు

**మందస, జనవరి 13(వార్త):** తెలుగు ప్రజలు ఎంతగానో ఇష్టపడే సంక్రాంతి రానే వచ్చింది.. పల్లెలకు పండగ కళ సంతరించుకుంది. ధాన్యలక్ష్మి కరుణించడంతో పంటలు పండాయి. అన్నదాత కళ్లల్లో ఆనందం తాండవిస్తోంది. వలస ప్రజలు, చుట్టాలు, బంధువులు, అల్లుళ్ల, చిన్నారులతో పల్లెల్లో పండగ వాతావరణం కనిపిస్తోంది. ప్రతీ ఏడాదిలాగే భోగిమంటలను ఉత్సాహంగా వేశారు. సంస్కృతి, సంప్రదాయం సమ్మిళితమై.. సంక్రాంతిగా ప్రజలు ఆనందోత్సహాల మధ్య పండగను జరుపుకొంటున్నారు. కనువిందు చేసే రంగు, రంగుల రంగువళ్లులు... వేకువజామునే వీనుల విందుగా వినిపించే హరిదాసుల సంకీర్తలు... జంగమదేవరల సిద్ధేశాల ఘంటారావము... డూడూ బసవన్నల శోభాయాన అలంకారము... చలికాచుకోవడానికా అన్నట్టు భోగిమంటలు.. కొత్త అల్లుళ్లు, బంధువులతో కళకళలాడే గ్రామీణ ప్రాంతాలు. నూతన వస్త్రాలతో అలరించే చిన్నారులు. లంగా, ఓణి, పరికిణీలతో సందడి చేసే పడతులు.. ఇదీ తెలుగువారి సంస్కతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి. పేకాటరాయుళ్లు రహస్యంగా జూదమాడుతూ పెద్దలతో తిట్టపురాణం పొందుతుంటారు. సంప్రదాయ ఆటలు, క్రికెట్ పోటీలు, నత్యాలు ఎంతగానో ఆనందింపజేస్తారు. సంక్రాంతికి ఎంతో విశిష్టత ఉంది. పురాణాల నుంచి నేటి ఆధునిక యుగం వరకు సంక్రాంతి భారతీయులకు ఈ పండగ ఎంతో ప్రాధాన్యత కల్పిస్తుంది. భారతీయలు సంక్రాంతి పండగ జరుపుకొంటుండగా, ఎక్కువగా తెలుగు ప్రజలే ఈ పండగను ఎంతో సంప్రదాయంగా జరుపుతారు. ఆంధ్రులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం, ఆదాయ వనరు. ఖరీఫ్లో వరిపంటనే ఎక్కువగా ఆశ్రయిస్తారు. పంట సరిగ్గా జనవరి నెలకు నూర్పునకు వస్తుంది. సంక్రాంతి కూడా జనవరిలోనే వస్తుండగా, రైతులు ఈ పండగకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. కళ్లాల్లో ధాన్యలక్ష్మి పూజలు చేసిన తరువాత కళ్లాల నుంచి ధాన్యం ఇళ్లకు తీసుకువస్తారు. సంక్రాంతి పండగకు ధాన్యం అమ్మి నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తారు. పురాణాల్లో కూడా ఈ పండగకు ఎంతో విశిష్టత ఉంది. రామాయణంలో రావణుని దుష్ట పరిపాలన నుంచి శ్రీరాముడు విముక్తి చేసి, రావణుని సంహరిస్తాడు. రావణుని దహనం చేసే రోజునే భోగిమంట వేస్తారని. గ్రామీణుల నమ్మకం. భోగిమంటలో పాత వస్తువులు పడవేసి, శని వదిలిందన్న అనుభూతి వారు పొందుతారు. వాస్తవానికి సంక్రాంతికి నెల రోజు ముందుగానే నెలగంటు పెడతారు. ఆలయం వద్ద గుమ్మడికాయను పూజారులు కత్తితో గంటుపెడతారే అక్కడి నుంచే పండగ రోజులు ప్రారంభమవుతాయని, అప్పటి నుంచి ధనుర్మాసం ప్రారంభమైందని, మహిళలు ప్రతీరోజూ ఇంటి ముందు రంగవళ్లులతో పాటు ధనుస్సుల ముగ్గులను కూడా వేస్తారు. చనిపోయే పెద్దల ఆత్మల సంతప్తి చేయడానికి బిక్షాటనకు వచ్చే జంగమ దేవరలతో పొగిడిస్తారు. వేకువజామున హరిదాసులు ఆలపించే సంకీర్తలను వీనుల విందుగా వినిపిస్తాయి. ఉదయాన్నే గంగిరెద్దుల వారు డూడూ బసవన్నతో విన్యాసాలు చేయిస్తారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు పండగ పేరుతో ఇళ్లకు చేరుకుని సంక్రాంతిని ఆనందంగా జరుపుకొంటారు. పేదవారైనా, మధ్యతరగతి వారైనా, భూస్వాములైనా, ధనవంతులైనా పండగను తమదైన శైలిలో జరుపుతారు. తరతరాలుగా ఇదే ఆచారం కొనసాగుతోంది. చనిపోయిన పెద్దలను సంక్రాంతి రోజున స్మరించుకుంటూ, ముందుగా నూతన వస్త్రాలను వారికే అందాలని సమర్పిస్తారు. తెలుగువారి సంప్రదాయ వంటకాలు ఈ రోజుల్లోనే ఎక్కువగా వండుకుంటారు. బూరెలు, అరిసెలు, కుడుములు, గారెలతో పాటు మాంసాహారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో గొబ్బెమ్మ సంస్కృతి కొనసాగుతోంది.



## ఊరువాడా భోగీ మంటలు..

సంక్రాంతిపండగలో తొలి పండగ భోగి. సోమవారం తెల్లవారు జామునే పిల్లలు, పెద్దలు ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేశారు. ఇంటిముంగిట రంగవల్లులను తీర్చిదిద్దారు. మరోవైపు ఉదయాన్నే భక్తులు ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గోదాదేవి కళ్యాణాలతో కొన్ని దేవాలయాలు రద్దీగా కనిపించాయి. పౌర్ణమి రోజు ఈ సారి భోగి కావడంతో అమ్మవారు, శ్రీవెంకటేశ్వర, రామాలయాల్లో భక్తులు సంఖ్య పెరిగింది. సంక్రాంతి కోసం నగరవాసులు స్వగ్రామాలకు రావడంతో సందడి నెలకొం ది. హరిదాసులతో పాటు అలంకరించిన బసవన్నలు ఇంటింటికీ వెళు న్నాయి.సంక్రాంతి ఉత్సవాల్లో మొదటిదైన భోగి పండుగను రాష్ట్రవ్యాప్తంగా సంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. అపార్ట్ మెంటులలో సెట్టింగులు వేసి భోగి మంటలు వెలిగించారు. చిన్నారులు, పెద్దలు భోగిమంట చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు.



శ్రీకాకుళం నగరంలో భోగి పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యమహల్ జంక్షన్, డే అండ్ నైట్ జంక్షన్, న్యూకాలనీలో, పొట్టి శ్రీరాములు జంక్షన్, ఏడు రోడ్ల కూడలి జంక్షన్, 80 అడుగుల రోడ్లు క్రీడా మైదానం వద్ద భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందే ఏర్పాటు చేసుకున్న పెద్ద కలప దుంగలు ఆ ప్రదేశానికి చేర్చి, ఆ ప్రదేశంలో ముగ్గులు వేసి, వేకువ జామునే నిర్వాహకు లు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులు భోగి పిడకల దండలను తీసుకువచ్చి భోగి మంటల్లో వేసి వేడుకలను నిర్వహించుకున్నారు. స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు భోగి మంటలు కార్యక్రమా న్ని నిర్వహించారు. పూర్వం తరం వారైతే భోగి ముందు నెలరోజుల ముందే కర్రలకు, దుంగలు ఇంటిం టా సేకరించి ఒక చోట చేర్చేవారు. అదేవిధంగా ప్రతీ ఇంటి వద్ద ఆడపిల్లలు మగ పిల్లలు తేడా లేకుండా, గోడలపై భోగి పిడకలు తయారు చేసి పోటాపోటీగా పిడకల దండలు తయారు చేసేవారు. గొబ్బెమ్మల పూజలు చేసేవారు. కానీ పిడకలు కూడా అపార్ట్మెంట్ కల్చర్ వల్ల ఆన్లైన్లోనే పిడకలు తెప్పించుకునే పరిస్థితి ఎదురయింది. పిడకల కూడా ప్యాకెట్ రూపంలో అమ్మకాలు నిర్వహించారు. ఆన్లైన్లో ఆర్డర్లు పెట్టి పిడకల తెచ్చుకుని దుస్థితి ఏర్పడింది. భోగి పండుగ అంటే నాటి కాలంలో సంక్రాంతి పండుగ నెలరోజుల ముందు నుంచే చిన్నపిల్లలు, యువతలు ఖాళీగా ఉన్న గోడల పైన,, కల్లాలలో నేలపైన ప్రత్యేకంగా ఆవు పేడను తెచ్చి చిన్నచిన్న పిడకలుగా చేసి దండలుగా గుచ్చి ఇంటిళ్ల పాది ఒక్కొక్క దండ భోగి రోజున వేకువ జామున ఊరి చివరలో పెద్ద భోగి మంటలో వేసి కాలినబూడిద అయినప్పుడు ఆ బూడి ద బొట్టుగా పెట్టుకుని, ఆ బూడిదనే కొందరు నుదురుపై నామాలుగా పెట్టుకు నే సాంప్రదాయం ఉండేది. పల్లెటూర్లో ప్రతి ఇంటి వద్ద పశువుల శాల, ఆ పశు వులులో ఆవులను కూడా పెంచుకునేవారు. నానాటికి పట్టణ, నగరాల వాతావర ణం మారడం వల్ల బజారులో ఆవు పిడకలు అమ్మే పరిస్థితి వచ్చింది. 10 పెద్ద పిడకలు 80 రూపాయలు గా, 51 చిన్న పిడకలు దండ 100 రూపాయలుగా బజార్లో అమ్ముతున్నారు. కొంతమంది విడివిడిగా కూడా కొంటున్నారు. అదేవిధంగా సంక్రాంతి ఉదయం కావల సిన రేగు పళ్ళు, చెరకు, పత్రి వంటివి కూడా రైతు బజార్ వద్ద, పెద్ద మార్కెట్‌లో అమ్మడం వల్ల ప్రతి ఒక్కరూ వాటిని కొనుక్కొని భోగి, సంక్రాంతి పండగ చేయటానికి సన్నద్ధమవుతున్నారు. అలాగే కొత్తరోడ్డు ఆర్మీ క్యాంటీన్ వెనుక భాగాన ఉన్న వేంకటేశ్వర కాలనీలో కాలనీవాసులు భోగీ మంట వేశారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ కొత్త దుస్తులు ధరించి పిడకలను తీసుకువచ్చి మంటల్లో వేశారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మండపల్లిలో గోదాదేవి కల్యాణం

**ఇచ్ఛాపురం, జనవరి 13(వార్త):** మండపల్లి పంచాయతీ బుడ్డెపుపేట గ్రామంలో సోమవారం శ్రీకృష్ణ గోదావతి కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులందరూ మేళ తాళాలు, బాజా భజంత్రీలతో స్వామి వారిని ఊరేగించారు. అనంతరం కళ్యాణం జరిపించారు. కార్యక్రమంలో ధనుంజయ్, బుజ్జి, రామారావు, కృష్ణవేణి, రామారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్రామాల్లో భోగి

**వంగర, జనవరి 13 (వార్త):** వంగర మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం వేకువజాము నుంచే భోగి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అంతా కలిసి స్థానిక ప్రజలతో వేడుకలు జరిపారు. సంక్రాంతి శోభతో తెలుగు లోగిళ్లు వెలుగులీనుతున్నాయి. వాడవాడలా వేకువజాము నుంచే భోగి మంటలతో ప్రజలు సందడి చేశారు. గ్రామాల్లో ప్రజలు డ్యాన్సులు, గంగిరెద్దులు, హరిదాసులు ఆటపాటలతో అలరించారు. పట్టణం నుంచి పల్లెకు చేరిన వారంతా వేకువజామునే లేచి భోగి మంటలు వేసి ప్రజలు సందడి చేశారు. చెడును మంటల్లో వేసి మంచిని ఆహ్వానించే ఈ భోగి పండుగ ప్రతి ఒక్కరూ భక్తి భావంతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అర్ధరాత్రి నుంచి భోగి మంటలు వెలిగించి పండుగకు స్వాగతం పలికారు. చిన్నా..పెద్దా తేడా లేకుండా అందరూ భోగి మంటలకు దగ్గరకు వెళ్లి భోగి పిడకలు వేసి ఆనందంగా గడిపారు. సాయంకాలం చిన్న పిల్లలకు భోగి పళ్లు పోశారు. ఆట, పాటలతో సందడి చేశారు. పల్లెల్లో సంక్రాంతి సందడి అధికంగా కనిపిస్తోంది. భోగి మంటలతో సమస్యలన్నీ పోయి ప్రజలందరికీ భోగభాగ్యాలు కలుగుతాయని భావిస్తూ ఘనంగా భోగిని జరిపారు. మండలంలో ప్రతీ గ్రామంలో భారీ భోగి మంటలు ఏర్పాటు చేశారు. భోగి పిడకలు ప్రజలు వేకువ జామునుంచి వేస్తూ అనంద పరవశాల మధ్య డ్యాన్సులు తదితర వాటితో భోగి వేడుకలు చేసుకోవటం కనిపించింది. భోగి మంటలు వేసి ప్రజలు సందడి చేశారు.



## ఉత్సాహంగా.. అ'పూర్వ' సమ్మేళనం



**ఆమదాలవలస, జనవరి 13 (వార్త):** ఆమదాలవలస ప్రభుత్వ స్కూల్ 1983-84బ్యాచ్ ఎస్.ఎస్.సి. విద్యార్థుల ఆత్మీయ కలయిక సోమవారం జరిగింది. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులైన గురుగుబిల్లి గోవిందరావు, సత్యనారాయణ, బంగార్రాజు, వరదానందంను ఘనంగా సన్మానించారు. సత్కార గ్రహీతలు మాట్లాడుతూ తమ విద్యార్థులు ఈరోజు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్నందుకు గర్వంగా ఉందని ప్రశంసించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు జలుమూరు రవిబాబు, రమేష్, సురేష్, గోపి, రామ్మూర్తి, అప్పలకొండ, రమణమూర్తి ఆధ్వర్యంలో స్నేహితులందరూ పాత స్మృతులను గుర్తు తెచ్చుకుంటూ ఆనందడోలికల్లో మునిగితేలారు హాజరైన మిత్రులంతా తమ వంతుగా సమాజానికి సేవ చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న తోటి స్నేహితుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరూ తీర్మానించారు. కార్యక్రమంలో సుమారుగా 80 మంది మిత్రులు పాల్గొన్నారు.

# నిస్వార్థ, నిరంతర శ్రామికులు పోలీసులు

**- జీఈవో సేవలకు సలాం**

**- రెండవ పట్టణ సీఐ ఈశ్వరరావు**

**శ్రీకాకుళం, జనవరి 13 (వార్త):** ప్రజల కోసం పోరాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న నిస్వార్థ శ్రామికులు పోలీసులని రెండవ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక ఎనభై అడుగుల కూడలి వద్ద గల వి.వన్ రెస్టారెంట్‌లో జరిగిన నేషనల్ యూత్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర్ రెడ్డి సూచనల మేరకు, మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. గ్లోబల్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ సద్గుణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను ప్రత్యక్షంగా చూస్తున్నానని, సుమారు నలభై మంది పేద విద్యార్థులను చదివించటం చాలా కష్టమని, వీరిలో ఐఐటీ విద్యార్థులు కూడా ఉన్నారని తెలిసి ఆశ్చర్యానికి గురయ్యానన్నారు. ఇంతమంది విద్యార్థులను చదివిస్తున్నారంటే సద్గుణ కష్టం అర్ధమవుతోందన్నారు. వీరి సేవలకు సలాం అని, నిరంతర సేవలు కొనసాగించాలన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, పోలీస్ వ్యవస్థ, వివేకానంద జీవిత విశేషాలను వివరించారు. విశిష్ట అతిథిగా ప్రముఖ వైద్యురాలు డా.హారిక పాల్గొని ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు బంగారు పతకాలను అందించారు. కార్యక్రమంలో జీఈవో గ్లోబల్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు సద్గుణ, సభ్యులు స్వరూప్, సంతోషిణి, సౌజన్య పట్నాయక్, ఉర్లం శివ తేజ, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లితండ్రులు, వి.వన్ రెస్టారెంట్ సభ్యుల బృందం పాల్గొన్నారు.




# వాలీబాల్ పోటీల విజేత కొప్పర



**వంగర, జనవరి 13(వార్త):** సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో కొప్పర వాలీబాల్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. మూడు రోజులుగా కొప్పర గ్రామంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పలు మండలాల నుంచి 26 టీంలు పాల్గొన్నాయి. ఇందులో కొప్పరకు చెందిన రెండు జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవగా, తృతీయ స్థానంలో బలిజిపేట మండలానికి చెందిన నారాయణపురం వాలీబాల్ టీం నిలవగా, నాలుగో స్థానాన్ని గీతనాపల్లి జట్టు కైవసం చేసుకుంది. ఈ జట్లకు నగదు, తదితర బహుమ కొప్పర ఎంపీటీసీ సభ్యుడు కిమిడి తాతబాబు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్నాథం నాయుడు, వైస్ సర్పంచ్‌లు రవి, పకీరునాయుడు, పలువురు పీఈటీలు, వివిధ జట్ల సభ్యులు పాల్గొన్నారు.



## ఎయిర్‌పోర్ట్ వద్దు..భూములే ముద్దు

**మందస, జనవరి 13(వార్త):** ఉద్దానంలో ఎయిర్ పోర్ట్ నిర్మించవద్దని, పచ్చని పొలాలే ముద్దని పలువురు వక్తలు అన్నారు. కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై రాంపురం గ్రామ వాసులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్దానాన్ని పాలకులు అభివృద్ధి చేయాలని కోరారు. పచ్చని తోటల్లో విధ్వంసం సృష్టించవద్దన్నారు. రైతుల డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అనంతరం పోర్ట్ వద్దు, మా భూములే ముద్దు అనే నినాదంతో కార్గో ఎయిర్‌పోర్ట్ బలవంత భూసేకరణ ప్రతిపాదన పత్రాలను భోగిమంటల్లో వేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో రాంపురం గ్రామ పెద్దలు దున్న రామారావు, మర్ల సంతోష్, తామడ తుంబనాథం, తామాడ రాజారావు, తెప్పల ఢిల్లేశ్వరరావు, తామడ సాంబమూర్తి, జనార్ధనరావు, దున్న రమేష్, వామపక్షాల నాయకులు వి.మాధవరావు, నాగేశ్వరరావు, రామారావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ, సంస్కృతిల మేళవింపు సంక్రాంతి



**మందస, జనవరి 13(వార్త):** సంప్రదాయ, సంస్కృతిల మేళవింపు సంక్రాంతి పండగ అని గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్ అన్నారు. సాబకోట పంచాయతీలోని గిరిజన గ్రామమైన భావనపురంలో సోమవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతిని గిరిజన గ్రామాల్లో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పరిసర గ్రామాల్లోని గిరిజనులకు పండ్లు, దుస్తులు, చాక్లెట్లు పంచి గ్రీన్ ఆర్మీ సభ్యులు సంక్రాతి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రీన్‌ఆర్మీ సభ్యులు, ఏపీటీఎఫ్ జిల్లా నాయకుడు గవ్వ భీమారావు, స్థానిక గిరిజన నాయకుడు సవర ధర్మారావు, ఉపసర్పంచ్ సవర గౌరి, పలాస ఏపీటీఎఫ్ సభ్యుడు అంబలి కృష్ణారావు, ఉపాధ్యాయుడు దాసరి శ్రీనివాసరావు, గ్రీన్ ఆర్మీ సభ్యుడు కె.నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహతి క్యాలెండర్ ఆవిష్కరణ



**ఇచ్ఛాపురం, జనవరి 13 (వార్త):** ఈదుపురం సత్యసాయి మోడల్ స్కూల్ ప్రాంగణంలో మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నర్తు నరేంద్రయాదవ్, జడ్పీటీసీ సభ్యుడు ఉప్పాడ నారాయణ, కాయ భీమసేన్ , మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ కార్యవర్గం, గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

**మెళియాపుట్టి, జనవరి 13(వార్త):** సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మెళియాపుట్టి ఎస్ఐ పి.రమేష్‌బాబు తెలిపారు. ఇళ్లను విడిచి వెళ్లేవారు తమకు ముందస్తుగా సమాచారం అందివ్వాలని కోరారు. ఇళ్లల్లో అధిక మొత్తంలో నగదు, విలువైన వస్తువులు ఉంచవద్దన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సరిహద్దు ప్రాంతం కావడంతో అటు చెక్‌పోస్టులతో పాటు ఇటు మండలంలోని వివిధ గ్రామాల్లో నిఘా పెంచామన్నారు.

## అలరించిన నృత్యాలు

**ఇచ్ఛాపురం, జనవరి 13 (వార్త):** కవిటి మండలం ప్రగడ పుట్టుగ గ్రామంలో రామాలయంలో సోమవారం గోదాదేవి కళ్యాణ మహెూత్సవం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ నాట్య గురువు శృతి పట్నాయక్ ఆధ్వర్యంలో నృత్యాలు ప్రదర్శించారు. నృత్యకారులను ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు, నీలోత్పల దంపతులు ఘనంగా సన్మానించారు.



## 22 మందికి వస్త్రదానం

**వంగర, జనవరి 13 (వార్త):** కొప్పరవలస శ్రీ సత్యసాయి నిత్య అన్నప్రసాదం దాతల ఆధ్వర్యంలో 22 మందికి నూతన వస్త్రాలు సోమవారం పంపిణీ చేశారు. అమృత కలశంలో భాగంగా ఏడుగురికి నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సొంగ అప్పలనాయుడు, సొంగ సింహాచలంనాయుడు, సాదెం వెంకటరమణ, సాదెం తిరుపతినాయుడు, సాదెం నారాయణ రావు, సొంగ రాంబాబు, తూముల యోగేంద్ర, శీమల వెంకటినాయుడు, బొడుతు అచ్చింనాయుడు, సొంగ శ్రీను, సాదెం మాధవనాయుడు తదితరులు పాల్గొన్నారు.









## మహా మేధావి..
## అంబేద్కర్

- ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్
- గురవాంలో రాజ్యాంగ నిర్మాత విగ్రహావిష్కరణ
- సిరిపురంలో సీసీ రోడ్లు ప్రారంభం

**రాజాం, జనవరి 13(వార్త):** సంతకవిటి మండలం సిరిపురం నుంచి గురునాయుడుపేట గ్రామం వరకు రూ.21 లక్షలతో పూర్తిచేసిన సీసీ రోడ్లను రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సోమవారం ప్రారంభించారు. రాజాంలో జేఎల్‌కే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేదలకు వస్త్రదానం కార్యక్రమంలో పాల్గొని చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం గురవాం గ్రామం వద్ద నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను తొలగించేలా చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచిన మహామేధావి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగమంటే కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించాలన్నది ఆయన ప్రధానాశయం అన్నారు. రాజాం మాదిగవీధికి చెందిన ఓ చిన్నారి తీవ్ర అనారోగ్యానికి గురికాగా, ఆమెకు మంజూరైన రూ.1,06,127ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తండ్రి ఇలపండ అజయ్‌కుమార్‌కు అందజేశారు. సిరిపురంలో ఎమ్మెల్యే మురళీమోహన్‌ను ఏపీటీఎఫ్ నేత మహేష్ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, తమ సంఘ డైరీని అందజేశారు కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## సుఖ.. సంతోషాలతో వర్ధిల్లాలి

పలాస, జనవరి 13, (వార్త): సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. సోమవారం భోగి సందర్భంగా పలాసలో ఆమె తన కుటుంబసభ్యులతో కలిసి వేడుకలు జరిపారు. భోగి మంట వేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకన్నచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## యువత మంచి మార్గాన్ని అలవర్చుకోవాలి

**పలాస, జనవరి 13(వార్త):** యువత మంచి మార్గాన్ని అలవర్చుకోవాలని, చెడు వ్యసనాలకు బానిస కావద్దని అమ్మ ఆశ్రమం వ్యవస్థాపకుడు, బీజేపీ పలాస



నియోజకవర్గ కన్వీనర్ శ్రీరామానంద శర్మ అన్నారు. సోమవారం ఆయన బంకేశ్వరీ దేవాలయం వద్ద భోగి మంటని వేశారు. ఈ సందర్భంగా ఆయన పలాస నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, భక్తులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. యువత కోడి పందాలు, జూదము వంటివి ఆడవద్దని హితవు పలికారు. తమ కుటుంబాలతో సంతోషంగా గడపాలని సూచించారు.

## నీలమణి దుర్గను దర్శించిన నటుడు సెల్వరాజ్



పాతపట్నం, జనవరి 13(వార్త): ఉత్కాలాంధ్రుల ఆరాధ్య దైవం నీలమణి దుర్గ అమ్మవారిని నటుడు సెల్వరాజ్ సోమవారం దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. ఆయనను చూడడానికి చాలా మంది పోటీపడ్డారు.

## ఘనంగా మెల్విన్ జోన్స్ జయంతి

**పలాస, జనవరి 13(వార్త):** పలాస లయన్స్ క్లబ్ హాల్‌లో లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతిని ఆ సంఘ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. జోన్స్ చిత్రపటానికి క్లబ్ అధ్యక్షుడు లయన్ హనుమంతు యెందు దొర పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో లయన్స్ సెక్రటరీ తమ్మినాన మాధవరావు, ట్రెజరర్ నెమలి పురి అప్పారావు, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేట్ మెంబర్ తెప్పల కృష్ణమూర్తి, లయన్స్ మెంబర్స్ బమ్మిడి నాగేశ్వరావు, కేపీ రామన్న తదితరులు పాల్గొన్నారు.



## మాట ఇచ్చారు.. నిలబెట్టుకున్నారు..!

**-అత్యధిక మెజార్టీ ఇచ్చిన గ్రామాలకు సొంత నిధులు అందించిన ఎమ్మెల్యే శిరీష దంపతులు**

**పలాస, జనవరి 13(వార్త):** ఎన్నికలు ముందు అత్యధిక మెజార్టీ వచ్చిన పంచాయతీలకు, వార్డులకు మెజార్టీ వస్తే లక్ష రూపాయలు నజరానా ప్రకటించిన పలాస టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి తన మాట నెలబెట్టుకున్నారు. తమ సొంత నిధులను ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి ఆయా పంచాయతీల నేతలకు సోమవారం అందించారు. మాటిచ్చానంటే నిలబెట్టుకుంటానని రుజువు చేసుకున్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు, లక్ష్మీపురం గ్రామానికి చెరో లక్ష రూపాయల చొప్పును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ మాట నిలబెట్టుకున్నప్పుడే నిజమైన నాయకత్వం వహిస్తున్నట్టు ప్రజలు నమ్ముతారన్నారు. ఆ తరహాలోనే తాను పని చేస్తున్నానని, ప్రజామన్ననలు ఉంటే ఎంతటి సమస్యనైనా పరిష్కారం



చేయవచ్చన్నారు. వెంకన్న చౌదరి మాటిస్తే ఎంతటి కష్టమైనా నిలబెట్టుకున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పూర్తిగా నిర్వీర్యమైందని, కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో ఏపీటీపీ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు, కొరికాన శంకర్, లొడగల కామేశ్వర రావు, గూన మన్మథరావు, టంకాల రవిశంకర్ గుప్తా, నరేంద్ర, అనిల్ శర్మ, నాబెల్లి శ్రీను, డొక్కర శంకర్ బుదియ సాహు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పండగ వాతావరణం



**పలాస, జనవరి 13(వార్త):** పండగ వాతావరణం గ్రామాల్లో నెలకొందని ఆంధ్ర రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కుత్తుమ లక్ష్మణ్‌కుమార్ అన్నారు. చిన్న సున్నాదేవి గ్రామంలో సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలు గ్రామస్థుల్లో మంచి సంబంధాలు ఏర్పడడానికి దోహదపడతాయన్నారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు మాట్లాడుతూ ముప్ఫై సంవత్సరాలుగా సున్నాదేవి గ్రామంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి బమ్మిడి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్.రాజారావు, గ్రామ పెద్దలు రెయ్య భాస్కరరావు, పైల సూర్యనారాయణ, గర్తం రాజారావు, పైల రాజారావు, గార యోగేష్, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటల్లో కార్గో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన ప్రతులు

**-దహనం చేసిన వామపక్ష, పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు**

మందస, జనవరి 13(వార్త): పచ్చని ఉద్దానంలో కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మించాలనే ప్రభుత్వ ప్రతిపాదన విరమించాలని సీపీఎం నాయకులు ఎన్.గణపతి, సీపీఐ యంయల్ న్యూ డెమోక్రసీ నాయకుడు వంకల మాధవరావు, సీపీఐ యంయల్ లిబరేషన్ నాయకుడు యం.రామారావు, ప్రజా సంఘాల నాయకుడు టి.అజయ్‌కుమార్, జి.బాలకృష్ణ, పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కొమర వాసు, డి.రామారావు, యం.సంతోష్, సర్పంచ్ పి.ధర్మారావు తదితరులు డిమాండ్ చేశారు. మందస మండలంలోని రాంపురం, టి.గంగువాడ, యం గంగువాడ, బిడిమి తదితర గ్రామాల్లో వారు భోగి మంటల్లో కార్గో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన ప్రతులను వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ల కడుపు నింపేందుకు రైతులను బలి చేస్తామంటే చూస్తూ



ఊరుకోబోము అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఒకరిద్దరి ప్రయోజనాలు కోసం వేలాది మంది ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతారా అని ప్రశ్నించారు. పచ్చని పంట భూములు నాశనం చేయొద్దు అంటూ ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తక్షణమే స్పందించి ఎయిర్ పోర్ట్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# రబీకి సాగునీరు విడుదల చేయండి

*** కలెక్టర్, ఇరిగేషన్ ఎస్ఈకి సూచించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

*** భోగీ రోజున ప్రజాదర్బార్**



**కోటబొమ్మాళి/సంతబొమ్మాళి, జనవరి13 (వార్త):** సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకునే విధంగా రైతులకు రబీ సీజన్‌లో నీరు విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వంశధార ఎస్ఈ సూచించారు. సాగునీటి ఇబ్బందులను పలువురు రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లడం ఆయన సానుకూలంగా స్పందించారు. రబీ సీజన్లో భాగంగా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. రబీ సీజన్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే నీరు విడుదల చేయాలని దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ రైతులకు ఉపయోగ పడే విధంగా చేయాలన్నారు. తన స్వగ్రామం నిమ్మాడలో గ్రామస్తులతో పండగ వేళ కాసేపు ముచ్చటించారు. రైతులు ఆరుతడి



పంటలకు అవసరమైన నీరును విడుదల చేయాలని ఈ సందర్భంగా అన్నదాతలు ఆయనను కోరారు. వెంటనే మంత్రి స్పందించి కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా తక్షణ కార్యాచరణ అమలు చేశారు. వంశధారలో ఉన్న ప్రస్తుత నీరు వృథాగా విడిచిపెట్టకుండా రైతులకు సద్వినియోగం చేసుకుందామన్నారు. సాగు అవసరాలకు అనుగుణంగా నీటిని వినియోగించు కోవాలని, ఆ విధంగా చర్యలు తీసుకోవా లని సంబంధిత అధికారులకు వెంట వెంటనే చెప్పడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని చాటి చెప్పిన అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనే లక్ష్యంగా... అన్న ఎర్రన్న బాటలో ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రజా దర్బార్ నిర్వహిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. భోగిరోజైన ప్రజలనుంచి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు భరోసా ఇచ్చారు.

# 'నదీ జలాలను కలుషితం చేయొద్దు'



**శ్రీకాకుళం టౌన్, జనవరి 13 (వార్త):** ఉత్తరాంధ్ర పర్యావరణ అధ్యయన యాత్రలో భాగంగా జన విజ్ఞాన వేదిక శ్రీకాకుళం జిల్లా పర్యావరణ సబ్ కమిటీ నగరంలోని నాగావళి నది పరీవాహక ప్రాంతాలను సందర్శించింది. కోడి రామ్మూర్తి స్టేడియం కొత్త బ్రిడ్జి వద్ద నగరంలోని మురికి నీరు ఏ విధంగా నాగావళి నదిలోకి ప్రవహిస్తున్నది, నదీ జలాలను ఏ విధంగా కలుషితం చేస్తున్నది జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు పరిశీలించారు. అదేవిధంగా పాత బ్రిడ్జి వద్ద కోటీశ్వరాలయం వద్ద నాగావళి నది వద్ద నగరంలోని చెత్తాచెదారం ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి నది ఏ విధంగా కలుషితం అవుతున్నది జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ అధికారులు నగరంలోని మురుగునీరు, చెత్తాచెదారాలు నదీ జలాల్లోకి చేరకుండా చర్యలు చేపట్టాలని, మురికి నీటిని శుద్ధి చేసిన తర్వాత మాత్రమే నదీ జలాల్లో విడుదల చేసేలా చూడాలని కోరారు. ప్రజానీకం పర్యావరణ పరిరక్షణ కోసం పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని, మన పరిసరాలను మనమే రక్షించుకోవాలని సూచించా రు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, పర్యావరణ సబ్ కమిటీ జిల్లా కన్వీనర్ పూజారి గోవిందరావు, విద్య సబ్ కమిటీ జిల్లా కన్వీనర్ పాలవలస ధర్మారావు, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి చింతాడ కృష్ణారావు మాట్లాడారు. పర్యటనలో జన విజ్ఞాన వేదిక సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అగతమూడీ వాసుదేవరావు, పర్యావరణ సబ్ కమిటీ నాయకులు పి జగదీశ్వరరావు, చమళ్ళ కృష్ణారావు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**ఆమదాలవలస, జనవరి 13 (వార్త):** కొర్లకోట హై స్కూల్ (2022-23) సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ కలయిక సోమవారం చేపట్టారు. భోగి సందర్భంగా పాఠశాల వద్దకు విద్యార్థులు అందరూ చేరు కొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన పలువు ఉపాధ్యాయులకు సన్మానించి పాదా భివందనం చేసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులు కల్చర్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు అన్నెపు శ్రీను కోరాడ రవి హనుమంతు ఢిల్లేశ్వరరావు పేడాడ నాయుడు, గోవిందరావు తో పాటు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.





# 'డ్రోన్' నిఘాలోనే నగరం

**శ్రీకాకుళం క్రైం, జనవరి 13(వార్త):** పండుగ వేళ నిర్మానుష్యమైన ప్రదేశాలు, తోటలు, జూదం, కోడి పం దేలు ఆడే వారు, బహిరంగ ప్రదేశాలలో మద్యం, గంజా యి వినియోగానికి శ్రీకాకు ళం శివారు ప్రాంతాలపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా కొనసాగుతుంది. చట్ట వ్యతిరేక కార్యకలాపా లు, గంజాయి వినియోగించిన వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆదేశాలతో సోమవారం శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సనివాడ, వప్పంగి, పొన్నాం, బట్టేరు, జాతీయ రహదారి ఇరువైపులా గ్రామీణ ప్రదే శాలలోతో పాటుగా ఆయా పరిసర ప్రదేశాలలో పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలపై డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ ఇతర నేరాలు జరగకుండా చర్యలు చేపట్టారు. బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి వినియో గించినా, పేకాట ఈవ్ టీజింగ్ తదితర చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడినవారు పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరిక చేశారు. శ్రీకాకుళం పట్నం డ్రోన్ కెమెరాల నిఘా నీడలో ఉందని సంక్రాంతి పండగ దృశ్య ప్రజలు కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఎవరు కూడా ఎటు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని నిర్మాణష్యమైన ప్రదేశాల్లో తిరగ వద్దని సూచించారు.



## అపూర్వ కలయిక

**సరుబుజ్జిలి, జనవరి 13 (వార్త):** కాగితాపల్లి ఉన్నత పాఠశాలలో 2002-03లో చదివిన పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ కలయిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో బోధించిన ఉపాధ్యా యులు వెంకటేశ్వరరావు, శ్రీవాణితో పాటు హిందీ మాస్టారును పూర్వ విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సనపల రమణమూర్తి (రుషి), సనపల జగన్నాథరావు, వీరఘట్టం భాస్కరరావు, గున్ను లోక నాధం, బగాది జగదీశ్వరరావు, సనపల రామచంద్రరావు, సనపల రాము, రావాడ రవి, అసిరినాయుడు, పళ్ల రమేష్, టంకాల రాంబాబు, నల్లాన మోహిని, సుజాత, అమ్ములు, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ మాజీ చైర్మన్ 'పాలవలస' ఇక లేరు



**పాలకొండ, జనవరి 13 (వార్త):** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జడ్పీ చైర్మన్, ఉణుకూరు మాజీ ఎమ్మెల్యే పాలవలస రాజశేఖరం సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అస్వస్థకు గురైన ఆయనను శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య సేవలందుకున్న ఫలితం లేక పోయిం ది. కాంగ్రెస్ పార్టీలో సుధీర్ఘ రాజకీయాలలో కొనసాగిన ఆయన 2011 జూన్ 26న తన అనుచరులతో కలసి వైసీపీలో చేరారు. ఆయన రాజకీయ ప్రస్థానం పరిశీలిస్తే తండ్రి సాయిబు నాయుడు కృషికార్ లోక్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలుపొందగా తల్లి రుక్మిణమ్మ ఉణుకూరు నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా సేవలందించారు. రాజకీ య ఆరంగ్రేటం వారి స్వగ్రామమైన వీరఘట్టం మండలం నీలా నగరం సర్పంచ్ తో మొదలై నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన ఆయనకు అనేక పదవు లు వరించాయి. అంతేకాకుండా ఆయన తల్లిదండ్రులు ఎమ్మెల్యేలు కాగా, కుమా రుడు పాలవలస విక్రాంత్ డీసీసీబి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం వైసీపీ నుంచి ఎంఎల్సీ అయ్యారు. కుమార్తె పాతపట్నం నియోజకవర్గం నుంచి 2014 నుంచి 2019 మధ్య వైసీపీ నుంచి ఎమ్మెల్యే అయ్యారు. రాజశేఖర్ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాకు 1992-94 మధ్య కాలంలో డీసీసీబీ చైర్మన్ గా సేవలందించారు. 1976లో రాజ్యసభ సభ్యుడిగా పార్లమెంటులో అడుగుపెట్టా రు. బీహెచ్ పీవీ మెంబరుగా సేవలందించారు. 1994 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో ఉణుకూరు శాసనసభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి మాజీ మంత్రి కిమిడి కళావెంకట రావుపై గెలుపొందాడు. అప్పట్లో జిల్లా నుంచి ఎన్నికైన ఏకైక ఎమ్మె ల్యేగా నిలిచారు. 1994 నుండి 1999 వరకు శాసన సభ్యునిగా ఉన్నాడు. 2006 నుండి 2011 వరకు శ్రీకాకుళం జిల్లా పరిషత్ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ నుంచి సేవలందించాడు. రాజశేఖరం ఆం ధ్ర విశ్వవిద్యాలయం నుండి బి.యస్సీ ఆనర్స్ చేసినా రాజకీయ కుటుం బం కావడంతో సర్పంచ్ పదవి నుంచే తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారం భించి వివిధ పదవులను చేపట్టారు. సుధీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన ఆయన 2011 జూన్ 26న తన అనుచరులతో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.

## బుధవారం అంత్యక్రియలు

శ్రీకాకుళం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య సేవలం దుకుంటు మృతి చెందిన రాజశేఖర్ భౌతిక కాయం మంగళవారం పాలకొండలో వారి స్వగృహానికి చేరు కుంటుంది. ప్రజల సందర్శనార్ధనం బుధవారం వరకు ఉంచేందుకు కుటుంబ సభ్యులు నిర్ణయించారు. అంత్యక్రియలు బుధవారం నిర్వహించనున్నట్టు చెప్పారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546